
గుబ్బగుర్తి ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీ శంకుస్థాపనలో జ్యోతి ప్రజ్వలన చేస్తున్న కేటీఆర్


సమీకృత మార్కెట్‌లో మహిళా రైతుతో మాట్లాడుతున్న మంత్రి కేటీఆర్


జయశంకర్ పార్కును ప్రారంభిస్తున్న మంత్రి కేటీఆర్. చిత్రంలో మంత్రి పువ్వాడ, ఎంపీలు నామా, వద్దిరాజు, ఎమ్మెల్సీ తాతా మధు, మేయర్


స్పోర్ట్స్ పార్కును ప్రారంభించిన మంత్రులు కేటీఆర్, పువ్వాడ, ఎంపీ నామా


సత్తుపల్లి రూరల్:అంబేద్కర్ ఆడిటోరియంకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి కేటీఆర్


సత్తుపల్లి టౌన్ :మంత్రి కేటీఆర్‌ను గజమాలతో సన్మానిస్తున్న ఎమ్మెల్యే సండ్ర, మునిసిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్

# రామన్నా.. మీ వెంటే మేమన్నా!

**యువనేతకు జనం జేజేలు**

- గులాబీమయంగా ఖమ్మం నగరం
- జిల్లాలో ఉత్సాహంగా సాగిన మంత్రి కేటీఆర్ పర్యటన
- విద్యార్థులు, క్రీడాకారులకు షేక్ హ్యాండ్ ఇస్తూ సందడి
- కేటీఆర్‌తో సెల్ఫీలు దిగేందుకు యువత ఆసక్తి
- పలుచోట్ల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు.. శంకుస్థాపనలు
- బీఆర్ఎస్ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపిన కేటీఆర్ ప్రసంగం





యంగ్ అండ్ డైనమిక్ లీడర్, రాష్ట్ర పురపాలక, ఐటీశాఖ మంత్రి కేటీఆర్ పర్యటన శనివారం ఖమ్మం జిల్లాలో ఉత్సాహంగా సాగింది. తొలుత హెలికాప్టర్‌లో కొణిజర్ల మండలం అంజనాపురం చేరుకున్నారు. ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నేతలు ఆయనకు ఘనస్వాగతం పలికారు. తొలుత యువనేత గోద్రెజ్ కంపెనీ నిర్మిస్తున్న పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం ఖమ్మం నగరానికి విచ్చేసి మున్నేరుపై తీగల వంతెన, ఇరువైపులా ఆర్సీసీ వాల్స్, నగరంలో పలుచోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. నగరంలోని లకారం ట్యాంక్ బండ్‌పై ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఎస్బీఐటీ పక్కన ఏర్పాటు చేసిన స్పోర్ట్స్ పార్క్‌ను ప్రారంభించి క్రీడాకారులను షేక్ హ్యాండ్ ఇచ్చి ఉత్సాహపరిచారు. మంత్రి కేటీఆర్‌ను చూసేందుకు జనం భారీగా తరలివచ్చారు. విద్యార్థులకు షేక్‌హ్యాండ్ ఇస్తూ ఆయన సందడి చేశారు. మంత్రితో సెల్ఫీ దిగేందుకు యువతీ యువకులు ఆసక్తి కనబరిచారు. సభల్లో మంత్రి ఇచ్చిన ప్రసంగం బీఆర్ఎస్ శ్రేణుల్లో నయా జోష్ నింపింది. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా మంత్రి పర్యటనలో పాల్గొన్నారు. **- నమస్తే నెట్‌వర్క్**


మాట్లాడుతున్న ఎంపీ నామా నాగేశ్వరరావు


మాట్లాడుతున్న రాజ్యసభ సభ్యులు బండి పార్థసారథిరెడ్డి


మాట్లాడుతున్న ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య


ఎమ్మెల్యే రాములునాయక్‌ను ఆలింగనం చేసుకుంటున్న మంత్రి కేటీఆర్


లకారం ట్యాంక్‌బండ్‌పై బ్యాటరీ కారులో మంత్రులు


సత్తుపల్లి పట్టణ ప్రజలకు అభివాదం చేస్తున్న కేటీఆర్


ఎన్టీఆర్‌పార్కులో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి కేటీఆర్



ఖమ్మం కాల్వొడ్డులో మంత్రి కేటీఆర్‌ను గజమాలతో సత్కరిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు


సత్తుపల్లిలో మోటారుసైకిల్ ర్యాలీ


జయశంకర్ పార్కులో వాలీబాల్ సర్వీస్ చేస్తున్న కేటీఆర్


జయశంకర్ పార్కులో చెస్ బోర్డు కింగ్ సింబల్ వద్ద మంత్రుల ముచ్చట్లు


ఎన్టీఆర్ పార్కును ప్రారంభించి లోపలికి వస్తున్న మంత్రులు కేటీఆర్, పువ్వాడ


స్పోర్ట్స్ పార్కు వద్ద కేటీఆర్‌తో ఎస్‌బీఐటీ విద్యార్థినుల సెల్ఫీ


స్కేటింగ్ చేస్తున్న చిన్నారులతో...


ప్రొఫెసర్ జయశంకర్ పార్కులో చెస్ క్రీడాకారులతో మంత్రి కేటీఆర్ కరచాలనం


జయశంకర్ పార్కులో క్రీడాకారులతో కరచాలనం చేస్తున్న మంత్రి


స్పోర్ట్స్ పార్కులో క్రీడాకారులతో కరచాలనం..


సత్తుపల్లి : సభకు హాజరైన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు